గుంటూరు(పట్టాభిపురం), న్యూస్‌టుడే: ఆంధ్రుల రాజధాని అమరావతిని చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌తో కలుపుతూ బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు

Andhra Pradesh State Co-operative Marketing Federation Ltd.,
District Office, Pattabhipuram, Mainroad, Old Me-seva Building, Guntur-522 006
AP Markfed Ph: 89783 81837, E-Mail: guntur.apmarkfed@gmail.com
Dt: 29.04.2025

షార్ట్ టెండరు నోటీసు

ఏ.పి. మార్క్‌ఫెడ్ ద్వారా గుంటూరు జిల్లాలో జొన్నలు కొనుగోలు చేయుటకు ఒక్కసారి వాడిన **50 Kg** ల గోనె సంచులు సుమారు 1,00,000 సరఫరా చేయుటకు షార్ట్ టెండరు ద్వారా ఆసక్తి మరియు అర్హత కలిగిన సంచుల సరఫరాదారులును ఆహ్వానించుటమైనది. కాలపరిమితి ఏప్రిల్, 30 నుంచి మే, 3వ తేదిన టెండర్లో పాల్గొనదలచినవారు, దరఖాస్తు కావలసిన వారు గుంటూరు జిల్లా మార్క్‌ఫెడ్ కార్యాలయం నందు సంప్రదించగలరు.

సం/- జాయింట్ కలెక్టర్, గుంటూరు

SOUTH INDIAN Bank — ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
ప్రాంతీయ కార్యాలయం: హైదరాబాద్

ప్రాంతీయ కార్యాలయం: నం. 157/6, మొదటి అంతస్తు, CHAI కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిఖ్ విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్-500009.
టెలిఫోన్: 040 - 2784 8404 (Gen) / 2784 8405 (ఫాక్స్). 2784 8406 (డిజిమ్). ఇ-మెయిల్: ro1014@sib.co.in

లఫ: RO-HYD/REC/GEN/066/2025-26 తేది: 29-04-2025

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) యొక్క నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీత: శ్రీ మువ్వ దుర్గాప్రసాద్ (ప్రొప్రైటర్-మెసర్స్ విజయ దుర్గ ఆగ్రో) ఫ్లాట్ నెం.5డి, ఫైన్ ఉడ్ అపార్ట్‌మెంట్, 1వ లైన్ రాజేంద్రప్రసాద్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522006 **మరొక చిరునామా:** 5-87-60/1, 5వ లైన్, చంద్రమౌళినగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522006 **మరొక చిరునామా:** ఫ్లాట్ నెం.402, సాయి విజయ హోమ్స్, 2వలైన్, రత్నగిరి నగర్ కాలని, పలకలూరు రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522006 **మరొక చిరునామా:** ఇంటి నెం.4-23-17, సంజీవ్ గాంధికాలని, మెన్స్ మెడికల్ కాలేజి ఎదురుగా, అమరావతి రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522002.

సాధారణ ప్రజానీకానికి, ముఖ్యంగా రుణగ్రహీత/ గ్యారంటరుకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు శాఖ(సెక్యూర్డ్ క్రెడిటార్)కు తనఖాపెట్టబడిన, **ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్(సెక్యూర్డు క్రెడిటార్)** యొక్క అధీకృత అధికారిచే స్వాధీనత చేపట్టబడిన దిగువతెలిపిన స్థిరాస్తి పైనతెలిపిన రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల నుండి **ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు శాఖ** (సెక్యూర్డు క్రెడిటార్) కు 28-04-2025 నాటికి బకాయిపడిన **మెసర్స్ విజయ దుర్గ ఆగ్రో** ఖాతాలోని రుణసౌకర్యాలకు సంబంధించిన మొత్తము **రూ.49,11,725.28** (నలభై తొమ్మిది లక్షల పదకొండు వేల ఏడు వందల ఇరవై ఐదు రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) లతోపాటు దీనిపై భవిష్యత్ వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు వగైరాలను రాబట్టుకొనుటకు **21-05-2025**న ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే స్థితిలో విక్రయించబడును.

ఐటమ్ నెం.1	ఆస్తి యజమాని పేరు:	శ్రీ మువ్వ దుర్గాప్రసాద్

స్థిరాస్తి వివరం: ఎస్ఆర్ఓ గుంటూరు యొక్క డాక్యుమెంట్ నెం. 3208/2019గా రిజిస్టరైన 02-04-2019 తేదీనాటి సేల్‌డీడ్‌లో విపులముగా వివరించబడిన మువ్వ దుర్గాప్రసాద్ పేరిట, ప్రస్తుత గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, తాలూకా మరియు జిల్లా మరియు రెడ్డి పాలెం గ్రామపంచాయితి, డి.నెం.262, ఫ్లాట్ నెం.18, 19లలో మొత్తం 400 చ.గ. విస్తీర్ణంలో 40 చ.గ. అవిభాజ్య భూమి వాటాతోపాటు కామన్ ఏరియాలు మరియు సౌకర్యాలలో హక్కులు సహా, అందులోని అన్ని ఇతర అనుబంధ హక్కులు మరియు మెరుగులుతోపాటు 1140 చ.అ. (సుమారు) నిర్మిత విస్తీర్ణం (కామన్ ఏరియాలు మరియు కారు పార్కింగ్ ఏరియా సహా) 'శివగంగ హోమ్స్' గా పిలువబడే బహుళఅంతస్తుల అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ నందలి 4వ అంతస్తులోని ఫ్లాట్ నం.502 యావత్తు మరియు **ఫ్లాట్‌కు సరిహద్దులు:** ఉత్తరం: ఫ్లాట్ నెం.20 గల మైనేని ఆస్తి, తూర్పు: తియ్యగూర అంజిరెడ్డి ఆస్తి, దక్షిణం: ఫ్లాట్ నెం.17, పడమర: రోడ్డు. **ఫ్లాట్‌కు సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, తూర్పు: ఖాళీ, దక్షిణం: ఈ ఫ్లాట్ నెం. 501, ఉమ్మడి మెట్లు మరియు కామన్ కారిడార్ మధ్య లిమ్టు, పడమర: ఖాళీ.

స్వాధీనత స్వభావం:	భౌతిక స్వాధీనత
రిజర్వు ధర	రూ. 30,78,000/- (ముప్పై లక్షల డెబ్బై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)
ధరావతు (ఇఎండి):	రూ. 3,07,800/- (మూడు లక్షల ఏడు వేల ఎనిమిది వందల రూపాయలు మాత్రమే) ధరావతును 20-05-2025 సా.4.00 గం.లోగా డిపాజిట్ చేయవలెను.
బిడ్ పెంపుదల సొమ్ము	రూ.50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే)
వేలం తేది మరియు సమయం:	21-05-2025 ఉ.11.00 గం. నుండి మ.12.00 గం. వరకు (అమ్మకం ముగిసేంతవరకు 5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపులతో)
బ్యాంక్‌కు తెల్సిన ఎన్కంబెన్సులు	లేవు

అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) వెబ్‌పోర్టల్ వెబ్‌సైట్ అనగా www.southindianbank.com నందు ఇవ్వబడిన లింక్‌ను చూడండి. వివరాలు https://bankauctions.inలో కూడా లభిస్తాయి. ఆస్తి తనిఖీ, ఇ-వేలం నియమనిబంధనలు లేదా బిడ్స్ దాఖలుకు సంబంధించి ఏదేని తడుపరి స్పష్టీకరణ కొరకు సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్‌ని 090002 97130/ 099856 82307పై సంప్రదించగలరు.

తేది: 29-04-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ (చీఫ్ మేనేజర్)

గుంటూరు నగరపాలక సంస్థ
పత్రికా ప్రకటన

Roc No. 6211/2024-G1 Dt: 17-03-2025

గుంటూరు నగర ప్రజలకు తెలిజేయునది ఏమనగా ఈ క్రింది జాబితాలో పొందు పరిచిన లేఔట్లు/ ప్లాట్లు ఎటువంటి అనుమతులు కలిగియుండనందున **అనధికార లేఔట్లు మరియు ప్లాట్లు**గా గుర్తించుట జరిగినది.

S.NO	SY.NO	REVENUE VILLAGE	EXTENT (Ac)	ACITON TAKEN
1	198/5B, 201/5B(P), 202/5B, 203(P), 216/5B	నల్లపాడు	3.5	LAYOUT DISTRUBED
2	203(P)	నల్లపాడు	3.96	LAYOUT DISTRUBED
3	383	నల్లపాడు	3	LAYOUT DISTRUBED
4	179	నల్లపాడు	1.9	LAYOUT DISTRUBED
5	181/B	నల్లపాడు	1.73	LAYOUT DISTRUBED
6	181	నల్లపాడు	1.15	LAYOUT DISTRUBED
7	388	నల్లపాడు	2.4	LAYOUT DISTRUBED
8	437/1	నల్లపాడు	1.08	LAYOUT DISTRUBED
9	393/B	నల్లపాడు	0.82	LAYOUT DISTRUBED
10	403/c	నల్లపాడు	1.29	LAYOUT DISTRUBED
11	467/A&D	నల్లపాడు	3	LAYOUT DISTRUBED
12	467/A	నల్లపాడు	0.96	LAYOUT DISTRUBED
13	587	నల్లపాడు	1	LAYOUT DISTRUBED
14	588/2B,587/1	నల్లపాడు	1	LAYOUT DISTRUBED
15	19C,20C,&21B	అంకిరెడ్డిపాలెం	4	LAYOUT DISTRUBED
16	18	అంకిరెడ్డిపాలెం	4	LAYOUT DISTRUBED
17	17	అంకిరెడ్డిపాలెం	1.5	LAYOUT DISTRUBED
18	138(P), 140(P)	అంకిరెడ్డిపాలెం	5.85	LAYOUT DISTRUBED
19	139(P)	అంకిరెడ్డిపాలెం	4.19	LAYOUT DISTRUBED
20	98(P), 101(P)	కోరెటిపాడు	4.52	LAYOUT DISTRUBED
21	93	పొత్తూరు	5.5	LAYOUT DISTRUBED
22	235	అడవితక్కెళ్లపాడు	1.98	LAYOUT DISTRUBED
23	374-2	పెదపలకలూరు	1.09	LAYOUT DISTRUBED
24	458/B,475/B,455(p),456(p)	పెదపలకలూరు	6.0	LAYOUT DISTRUBED
25	89	బుడంపాడు	1.35	LAYOUT DISTRUBED
26	52	ఏటుకూరు	2.2	LAYOUT DISTRUBED
27	49,50	ఏటుకూరు	4	LAYOUT DISTRUBED
28	20	ఏటుకూరు	2	LAYOUT DISTRUBED
29	1144	IPD కాలనీ	4	LAYOUT DISTRUBED
30	1147	IPD కాలనీ	1.5	LAYOUT DISTRUBED
31	TS No 26/1 Block No 1, Ward No 5	గుంటూరు	5.5	LAYOUT DISTRUBED
32	D.No 162	అగతవరప్పాడు	1.52	LAYOUT DISTRUBED
33	D.No 5	తక్కెలపాడు	1.09	LAYOUT DISTRUBED
34	D.No 328	నల్లపాడు	2.2	LAYOUT DISTRUBED
35	697/C	గుంటూరు	1.33	LAYOUT DISTRUBED
36	684/C1	గుంటూరు	1.68	LAYOUT DISTRUBED
37	697/C	గుంటూరు	2	LAYOUT DISTRUBED
38	691/B,691/D	గుంటూరు	1.6	LAYOUT DISTRUBED
39	974,975/A,973	గుంటూరు	5.59	LAYOUT DISTRUBED
40	978/1	గుంటూరు	4.66	LAYOUT DISTRUBED
41	531 (P)	నల్లపాడు	1.60	LAYOUT DISTRUBED
42	589/1A	నల్లపాడు	3.29	LAYOUT DISTRUBED
43	589/2A	నల్లపాడు	3.87	LAYOUT DISTRUBED
44	469(P),470(P),471(P)	పెదపలకలూరు	1.5	LAYOUT DISTRUBED
45	613-3	గుంటూరు	2.23	LAYOUT DISTRUBED
46	690	గుంటూరు	1.5	LAYOUT DISTRUBED
47	708	గుంటూరు	1	LAYOUT DISTRUBED
48	614/1E2, 614/3C2	గుంటూరు	1	LAYOUT DISTRUBED
49	627(p)	గుంటూరు	1.9	LAYOUT DISTRUBED
50	11/2, 12(p)	గోరంట్ల	1.7	LAYOUT DISTRUBED
51	915,	బుడంపాడు	6	LAYOUT DISTRUBED
52	328	నల్లపాడు	2.2	LAYOUT DISTRUBED
53	87	బుడంపాడు	1.5	LAYOUT DISTRUBED
54	42,14,23,420	బుడంపాడు	2	LAYOUT DISTRUBED
55	333	ఏటుకూరు	1.7	LAYOUT DISTRUBED
56	327	ఇన్నర్‌రింగ్ రోడ్డు, YSR బొమ్మదగ్గర	4.31	LAYOUT DISTRUBED
57	272/1	గోరంట్ల	1	LAYOUT DISTRUBED
58	281	గోరంట్ల	1.5	LAYOUT DISTRUBED
59	268	గోరంట్ల	1.5	LAYOUT DISTRUBED

కావున పైన తెలియపరచిన లే అవుట్ల నందు స్థలము లేక ప్లాట్లు కొనుగోలు చేయుట చట్ట విరుద్ధము మరియు అమ్మకము గాని, కొనుగోలు గాని చేయుటకు రిజిస్ట్రేషన్లు చేయబడవు మరియు ఎటువంటి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవు, మౌలిక వసతులు అనగా రోడ్లు, కరెంటు, నీరు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించబడవు.

కావున దీనిని నగర ప్రజలు గమనించవలసినదిగా విజ్ఞప్తి.

గమనిక: అనధికారికముగా లే అవుట్ వేసి మరియు అమ్మకాలు చేయుచున్న స్థల యజమానుల లేదా డెవలపర్ల పైన చట్ట పరమైన చర్యలు తీసుకొనబడును.

కమీషనర్, గుంటూరు నగరపాలక సంస్థ

ప్రపంచ మేటి నగరంగా అమరావతిని తీర్చిదిద్దేందుకు కృషి



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి నినాదాలు చేస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, ఏలూరి సాంబశివరావు

చేయాలని ఆలోచన చేస్తున్నారని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మే2న అమరావతి పునఃప్రారంభానికి విచ్చేస్తున్న సందర్భంగా తెదేపా గుంటూరు జిల్లా కార్యాలయంలో మంగళవారం తాడికొండ నియోజకవర్గ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. తెదేపా వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. మంత్రి అనగాని మాట్లాడుతూ అమరావతి పునఃప్రారంభానికి వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి రాజధాని నియోజకవర్గమైన తాడికొండ ప్రజలు అఖండ స్వాగతం పలకాలి. ప్రజా రాజధాని అమరావతికి భూములు ఇవ్వడంతోపాటు సైకో పాలనకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేసిన తాడికొండ నియోజకవర్గం చరిత్రలో నిలిచిపోతుంది. జగన్ రెడ్డి అరాచక పాలనతో రూ.2 లక్షల కోట్ల విలువైన 130 పరిశ్రమలు, ప్రఖ్యాత విద్యా, వ్యాపార సంస్థలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లడంతో లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయారు. అమరావతిని ప్రపంచ మేటి నగరంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రమిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు. అమరావతి ఒక మహానగరంలా అభివృద్ధి చెంది రాష్ట్రం మొత్తాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుందన్నారు. తాడికొండ ఎమ్మెల్యే, తెదేపా జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ అమరావతి ప్రపంచంలోనే తొలి సోలార్ నగరంగా చరిత్ర సృష్టించబోతోంది. రాజధాని అమరావతి నిర్మాణం మనకోసం, మనబిడ్డల భవిష్యత్తు కోసమనే వాస్తవాన్ని ప్రజలందరూ గుర్తించాలన్నారు. తాడికొండ నియోజకవర్గంలోని ప్రతి ఇంటి నుంచి ప్రజలందరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ అమరావతి నిర్మాణం దేశం యావత్తు గుర్తించేలా జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కంచర్ల శివరామయ్య, నూతలపాటి రామారావు, కంతేటి బ్రహ్మయ్య, కొత్తపల్లి కోటేశ్వరరావు, ధనేకుల సుబ్బారావు, మల్లిపెద్ది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జీఎంసీ పూర్వ విద్యార్థిగా గర్వపడుతున్నా

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న పవన్‌కుమార్, స్పందన, పక్కన సుందరాచారి, శ్రీధర్, ప్రభాకరరావు, సీతారామ, పాల్ సుధాకర్

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గుంటూరు వైద్య కళాశాలకు సాయం అందించడం పూర్వ విద్యార్థిగా గర్వపడుతున్నానని న్యూరాలజిస్ట్ చెరుకూరి పవన్‌కుమార్ తెలిపారు. రూ.8 లక్షలతో ఆధునికీకరించిన కళాశాల ప్రధాన గేటును మంగళవారం పవన్‌కుమార్ తన భార్య స్పందనతో కలిసి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ భవిష్యత్తులో కళాశాల అభివృద్ధికి తన వంతు సాయం తప్పకుండా అందిస్తానన్నారు. తన గురువు, ప్రధానాచార్యులు సుందరాచారి నేతృత్వంలో కళాశాల ఎంతో ప్రగతిపథంలో నడుస్తుందన్నారు. తానిచ్చిన రూ.8 లక్షలతో చేపట్టిన పనులు ఎంతో సంతృప్తిగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుందరాచారి, ఉప ప్రిన్సిపల్స్ ప్రభాకరరావు, శ్రీధర్, ఆచార్య సీతారామ, ఏడీ పాల్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన ఈత సరదా

భవన నిర్మాణం కోసం తీసిన గుంతలో దిగి బాలుడి మృతి

కిరణ్ (పాతచిత్రం)

మంగళగిరి, న్యూస్‌టుడే: ఈత సరదా ఓ బాలుడి నిండు ప్రాణం తీసింది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాలు మేరకు.. పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం రామలాపురం గ్రామానికి చెందిన జైరామ, ఏసుమరియ పనులకోసం ఏడాది క్రితం కాజలోని సుందరీనగర్ వద్దకు వచ్చి రోజువారీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఉదయం తల్లిదండ్రులు పనుల నిమిత్తం బయటకు వెళ్లగానే పెద్ద కుమారుడు కిరణ్ (8).. ఇంటి పక్కన ఉండే ఇద్దరు బాలలతో కలిసి సమీపంలోని ఓ ప్రైవేటు వెంచర్‌లో నిర్మిస్తున్న భవనం వద్దకు వెళ్లాడు. అక్కడ గుంతలో చేరిన నీటిలో ఈత కోసం దిగుతూ జారి లోపలికి పడిపోయాడు. మిగిలిన ఇద్దరు పరిగెత్తుకుంటూ వచ్చి తల్లిదండ్రులకు చెప్పాగా.. అక్కడికి వెళ్లి చూసేసరికే కిరణ్ మునిగిపోయాడు. స్థానికులు గాలించినా ఆచూకీ దొరకలేదు. దీంతో అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. సిబ్బంది ఘటనా ప్రదేశానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. నిర్జీవంగా పడి ఉన్న బాలుడి వద్ద తల్లిదండ్రులు విలపిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. ఘటనపై మంగళగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భర్తపై యాసిడ్ దాడి

పెదకాకాని, న్యూస్‌టుడే : భర్తపై భార్య యాసిడ్ పోసి దాడి చేసిన ఘటన గుంటూరు జిల్లా పెదకాకానిలో మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. సీఐ నారాయణస్వామి వివరాల ప్రకారం.. విశాఖపట్నంలోని గాజువాక చెందిన గండికోట బాలకృష్ణ లారీలు బాడుగకు తిప్పుతూ జీవనం సాగిస్తుంటారు. గుంటూరుకు చెందిన రమణమ్మతో 2019 నుంచి ఆయనకు పరిచయం ఉంది. రెండు నెలల కిందట పల్నాడు జిల్లా అడిగొప్పలలో వివాహం చేసుకున్నారు. అప్పటికే రమణమ్మకు మూడు వివాహాలై ఒంటరిగా ఉంటోందని, కుమారుడు సైతం ఉన్నాడని తెలిసినా ఆమెతో కలిసి గుంటూరులో కాపురం పెట్టారు. ఈ నెల 26వ తేదీన కర్నూతల గ్రామంలోని తన సోదరి ఇంట్లో శుభకార్యానికి వెళ్లాలని భర్త.. భార్యకు చెప్పగా.. ఆమె వెళ్లొద్దంది. ఆ శుభకార్యానికి ఇద్దరూ వెళ్లలేదు. ఫలితంగా ఇద్దరి మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. మంగళవారం వేకువజామున వ్యక్తిగత పనుల నిమిత్తం గుంటూరు నుంచి కాజ గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న బాలకృష్ణను పెదకాకాని పల్లాలమ్మ చెరువు వద్ద భార్య రమణమ్మ, మరో వ్యక్తి అడ్డగించారు. ముఖంపై యాసిడ్ పోసి దాడి చేసి వెళ్లిపోయారు. స్థానికులు చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి అతన్ని తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా శ్రీనివాస్

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కె.శ్రీనివాస్‌ను నియమిస్తూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం.నాయక్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒకటి, రెండు రోజుల్లో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

సీఐపై విచారణకు ఎస్పీ ఆదేశం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పోలీసు కార్యాలయంలో సోమవారం ఇద్దరు మహిళలు బాహాబాహీకి దిగడంపై పోలీసు అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. వారిలో ఒక మహిళ ఓ సీఐ తనను బెదిరిస్తున్నాడంటూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఇచ్చిన ఫిర్యాదుపై మంగళవారం ఎస్పీ సతీష్‌కుమార్ ప్రత్యేక దర్యాప్తునకు ఆదేశించారు. ఏఎస్పీ స్థాయి అధికారిని విచారణాధికారిగా నియమించారు. విచారణ అనంతరం నివేదికలు ఆధారంగా సదరు సీఐపై చర్యలు తీసుకుంటారని సమాచారం.

ఆర్థిక ఇబ్బందులతో ఆటో డ్రైవర్ ఆత్మహత్య

చేబ్రోలు, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులతో ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇది. పోలీసుల కథనం ప్రకారం... బాపట్ల జిల్లా చుండూరు మండలం నడిగడ్డపాలేనికి చెందిన టి. రాజేష్ (35) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ఆర్థిక సమస్యల కారణంగా ఆటోపై ప్రైవేటు ఫైనాన్స్ తీసుకున్నారు. ఆరోగ్యం సరిగాలేక వాయిదాలు సక్రమంగా చెల్లించకపోవడంతో ఫైనాన్స్ కంపెనీవాళ్లు ఇటీవల ఆటోను స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయి. మనస్తాపంతో చేబ్రోలులోని కొమ్మూరు కెనాల్ వద్దకు వచ్చి సోమవారం గడ్డి మందు తాగి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చేబ్రోలు ఎస్సై వెంకట కృష్ణ తెలిపారు. అతనికి భార్య, ఇద్దరు కుమార్తులు, ఒక కుమారుడు ఉన్నారు.

91.9 FM Vijayawada — Mee FM 91.9
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ప్రధాని పర్యటనలో బాధ్యతగా విధులు నిర్వహించండి

మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అమరావతి రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభించే కార్యక్రమంలో విధులు కేటాయించిన అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో మంగళవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పలువురు ప్రముఖులు హాజరవుతారన్నారు. హెలిప్యాడ్ వద్ద, ప్రధాన మంత్రి ప్రయాణించే మార్గాల్లో, వేదిక సమీపంలో, గ్యాలరీలలో విధులు కేటాయించిన అధికారులు మార్గదర్శకాల ప్రకారం పనిచేయాలన్నారు. ప్రధాని ప్రయాణించే మార్గాల్లో రోడ్డు షోకు అనుగుణంగా ఆర్‌అండ్‌బీ అధికారులు బారికేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎంవీఐ పీలు ప్రయాణించే మార్గాల్లో వైర్లు లేకుండా విద్యుత్తు శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సభ ముగిసిన అనంతరం ప్రజలు సురక్షితంగా ఇళ్లకు వెళ్లేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జేసీ ఎ.భార్గవ్‌తేజ, జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, అధికారులు పాల్గొన్నారు.

మే1 నుంచి జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన

రాళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

వడ్లమూడి(చేబ్రోలు), న్యూస్‌టుడే: ధూళిపాళ్ల వీరయ్య చౌదరి మెమోరియల్ ఆధ్వర్యంలో వడ్లమూడి క్వారీ బాలకోటేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో మే 1వ తేదీ నుంచి 8వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం ఆయన పరిశీలించారు. వివిధ పళ్ల విభాగంలో గరువుపాలేనికి చెందిన తుళ్లూరు కృష్ణ చైతన్య అందజేసిన బండలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ యువకుల కోసం తయారు చేసిన ప్రత్యేక టీ షర్టులను ఆవిష్కరించారు. 8 రోజులపాటు సాయంత్రం 5 నుంచి 10 గంటల వరకు జరిగే ఈ బల ప్రదర్శనలో 100కు పైగా ఎద్దుల జతలు పోటీ పడనున్నాయని కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ సభ్యులు తెదేపా, జనసేన మండలాధ్యక్షులు రామరాజు, శ్రీరాములు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో అమరావతి పరిరక్షణ కమిటీ

తుళ్లూరు: అమరావతిలో సమస్యల పరిష్కారానికి ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు ఆరుగురు సభ్యులతో కాంగ్రెస్ పార్టీ సోమవారం అమరావతి పరిరక్షణ కమిటీని నియమించింది. గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చిలకా విజయ్ ఫైర్మన్‌గా, ఏపీసీసీ వైస్ ప్రెసిడెంట్ కొలనుకొండ శివాజీ, సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నరహరిశెట్టి నరసింహారావు, బి.శివశంకర్ (స్టేట్ స్పోక్స్‌పర్సన్), వల్లూరు భార్గవ్, బొర్రా రవిచంద్రలను సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర క